విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలి

పాన్‌గల్‌లో బాలుర ఉన్నత పాఠశాలలో పుస్తకావిష్కరణ చేస్తున్న ఎస్పీ గిరిధర్

• ఎస్పీ గిరిధర్

పాన్‌గల్, డిసెంబర్ 20 : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటి సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బాలసాహితివేత్త గిరిపెల్లి అశోక్ రాసిన గోటిలాట పుస్తకాన్ని ఆవిష్కరించారు. పిల్లలు తమ పాఠ్యపుస్త కాలతోపాటు సామాజిక అవగా హనను పెంపొందించే సాహిత్యాన్ని చదవాలని, మానవ విలువలు అలవాడతాయని సూ చించారు. నిత్యం ప్రకృతిని, సమాజాన్ని పరిశీలిస్తూ తమ వంతు చేయూతనందించేలా విద్యార్థులు తమ ప్రవర్తనను మలు చుకోవాలన్నారు. పిల్లల్లో మానవతా విలు వలను పెంపొందించేందుకు బాల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్న కిరణ్‌కుమార్ కృషి ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో సీఐ కృష్ణ, ఎస్సై శ్రీనివాస్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించాలి

పాన్‌గల్, డిసెంబర్ 20 : ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నా రు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎ స్పీ తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్సై శ్రీనివాస్‌యాదవ్‌ను అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విధులపై అంకితభావంతో పనిచేయా లని, న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చే యాలని సూచించారు. అనుమానితులతో అప్రమత్తంగా ఉండాలని, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వ హించాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల అమర్చేవిధంగా ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సై శ్రీనివా సులు, శిక్షణ ఎస్సై దివ్యారెడ్డి పాల్గొన్నారు.

క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 20 : విద్యార్థి దశ నుంచే విద్యతోపాటు క్రీడలపై మక్కు పెంచుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ సూ చించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాల యంలో 8 క్రికెట్ టీమ్‌లకు టీషర్ట్‌లను పంపిణీ చేశారు. వనపర్తి ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను వింగ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యం లో మూడురోజుల పాటు క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నాయని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై దృష్టి కేంద్రీకరించి నైపుణ్యా న్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, పోలీస్ అధికారులు శ్రీనివాస్, నరేశ్, క్రీడాకారు లు తదితరులు ఉన్నారు.

ఇండ్ల సర్వేను త్వరగా పూర్తిచేయాలి

వనపర్తి పట్టణంలోని బస్వన్న గడ్డలో సర్వేపై ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, డిసెంబర్ 20(నమస్తే తెలంగాణ) : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాకేం ద్రంలోని బస్వన్నగడ్డ, వడ్డెగే రిలో జరుగుతున్న ఇండ్ల సర్వే ను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఒక్కో సర్వేయర్ రో జు కు కనీసం 25ఇండ్లు పూర్తి చే యాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు తప్పులు చేయొ ద్దని సిబ్బందికి సూచించారు. యాప్‌లో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే అధికారులకు తెలి యపర్చాలన్నారు. అనంతరం రాజనగరం సమీపంలోని అ మ్మ చెరువును కలెక్టర్ పరిశీలిం చారు. చెరువు కట్టపై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వినియోగంలో ఉన్నాయా..లేవా అని అడిగి తెలుసుకున్నారు. కట్టపై శుభ్రత చేయడంతోపాటు

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కల ప్లాంటేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు.

హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసులు

వడ్డెగేరిలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన, హాజరుపై ఆరా తీశారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు గానూ ఒక్కరే ఉండటంతో గైర్హాజరు అయిన ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంఈవోను కలెక్టర్ ఆదేశించారు. గతనెలకు సంబంధించి జియో ట్యాగింగ్ అటెండెన్స్ వివరాలు ఇవ్వాలని ఎంఈవోకు చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని, మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని కలెక్టర్ చెప్పారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి ఆహ్వానం పలుకుతున్న ఉత్సవ కమిటీ సభ్యులు

గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు తరలిరావాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 20 : వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 22వ తేదీ తలపెట్టిన డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు తరలిరాలని గోల్డెన్ జూబ్లీ ఉత్సవ కమిటీ స భ్యులు కోరారు.. శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి ఆహ్వానం పలికారు. అదే విధంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, అద నపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా జడ్జీలు సునీత, రజిని లను ఆహ్వానం పల్లికారు. ఆహ్వానించిన వారిలో కమిటీ సభ్యులు చీర్ల శ్రీనివాస్, అధ్యాపకులు గులాంహుస్సేన్, పీపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సతీశ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, నందిమల్ల అశోక్, జనజ్వాల, ఎం.డీ బాబా, మాణిక్యం పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి రజిని

వనపర్తి టౌన్, డిసెంబర్ 20 : జిల్లా కేంద్రంలోని బాలి కల ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్జి వి.రజిని హాజరై పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై హింస జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని, నేరుగా ఫిర్యాదు చే యవచ్చని, ఫిర్యాదుదారు వివరాలను గోప్యంగా ఉంచుతామని, సంస్థ లో పదిమంది కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తు న్న ప్రదేశంలో షీ పెట్రోల్ కమిటీలను ఏర్పాటు చేసుకోవా లని, లేకపోతే రూ.50వేల వరకు జరిమానా ఉం టుందని ఆమె హెచ్చరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని బాల సదన్‌ను జడ్జి సందర్శించారు. పిల్లలు బాగా చదివి వృద్ధి లోకి రావాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతులకు నష్టం కలగనివ్వం

అయిజ రూరల్, డిసెంబర్ 20 : వర్ష సూచన ఉన్నం దున వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తామని రైతుల కు నష్టం వాటిల్లకుండా చూస్తామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుడు పోతుల మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్న తాండ్రపాడులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేసి రైతు లతో మాట్లాడారు.

ధ్యానంతో ప్రశాంతత

పెబ్బేరులో యోగా చేస్తున్న విద్యార్థులు

పెబ్బేరు, డిసెంబర్ 20 : నిత్యం ధ్యానం, యోగా చే యడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భద్రసేన్ అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు మోటివేషన్ తరగ తులు నిర్వహించారు. శిక్షకులు మధు, రమణ విద్యార్థు లతో యోగా, ధ్యానం చేయించి వాటి విశిష్టతను వివరిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యా ర్థులు ఒత్తిడిని తగ్గించుకొనేందుకు, లక్ష్యాలను సాధించే దుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు.

బతుకమ్మలతో నిరసన చేపట్టిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 20 : జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు శుక్రవారం బతుకమ్మల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కేజీబీవీ ఎస్‌వోలు, సీఆర్‌టీలు, సీఆ ర్పీలు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, క్రాప్ట్, ఆర్ట్ తదితర శాఖల ఉద్యోగులు 500మంది నిరసనలో పాల్గొన్నారు. ముందు గా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బతుకమ్మలను చేసి అక్కడి నుంచి ర్యాలీగా రాజీవ్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులను చేతబూని ఉద్యో గులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, వాహిద్, శ్రీనివాసులు, ఎస్‌వోలు లోహిత ఉన్నారు.

11వ రోజుకు చేరిన ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సమ్మె

గద్వాలటౌన్, డిసెంబర్ 20 : జిల్లా కేంద్రంలోని స్మృతి వనం వద్ద ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకున్నది. సమ్మెకు ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ మద్దతు తెలి పింది. అలాగే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపా ధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులకు మద్దతుగా నిరసన తెలి పారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఉసేనప్ప, ప్రధాన కార్యదర్శి గోపాల్, మహిళా అధ్యక్షురాలు ప్రణీత, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, సీఆర్‌టీలు, పీజీసీ ఆర్జీలు, నాన్‌టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కొత్తకోట, డిసెంబర్ 20 : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ స్యలను తక్షణమే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరే షన్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాల ఎదుట విద్యా ర్థినులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద

గద్వాలలో నిరసన తెలుపుతున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు

వనపర్తిలో బతుకమ్మలతో ర్యాలీ చేపడుతున్న కేజీబీవీ ఉద్యోగులు

ర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ స్యలు ప్రభుత్వం పరిష్కరించాలని వారం రోజులుగా సమ్మె చేస్తున్నారన్నారు. దీని వలన విద్యార్థినులకు బోధన పరం గా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. బోధన సిబ్బం ది సమ్మెలో ఉండడంతో విద్య కుంటుపడుతుందని తక్షణమే తరగతుల నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి సమగ్ర శిక్షా ఉద్యోగులకు పదో న్నతి, భద్రత కల్పించి వారికి కనీస వేతనం, పే స్కేలు అమ లు చేయాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క ఉద్యోగికి రూ.10లక్షల జీవిత బీమా, రూ.5లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు నిఖిల్, విద్యార్థినులు తదిత రులు పాల్గొన్నారు.

విసిబుల్ పోలీసింగ్‌ను పెంచాలి

పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

• ఎస్పీ శ్రీనివాసరావు

గట్టు, డిసెంబర్ 20 : విసిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని ఎస్పీ శ్రీనివాసరావు పోలీసులను ఆదేశించారు. వార్షిక తనిఖీ ల్లో భాగంగా ఆయన గట్టు పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా రికా ర్డులను పరిశీలించారు. పోలీసులతో మా ట్లాడి సలహా, సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌ కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మా ట్లాడాలన్నారు. ఫిర్యాదుదారులకు సమ స్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని కలిగించాలన్నారు. నేరాట కట్టడి కోసం మరింత శ్రమించడంతోపాటు నేరం జరి గిన వెంటనే స్పందించాలన్నారు. చట్టాల ను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్య లు తీసుకోవాలన్నారు. బ్లూకోట్స్ సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించా లన్నారు. రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాలపై దృష్టి పెట్టాలన్నారు. అంతకు ముందు ఎస్పీ పోలీసుల గౌరవ వంద నాన్ని స్వీకరించి అనంతరం పీఎస్ పరిస రాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ శ్రీను, ఎస్సై కేటీ మల్లేశ్, పోలీస్ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సాహిత్య అభిరుచి పెంపొందించాలి

దృక్కోణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, అధ్యాపకులు

గద్వాలటౌన్, డిసెంబర్ 20: సాహిత్య, రచన పుస్తకాలు ఆవిష్కరణల వల్ల విద్యా ర్థుల్లో సాహిత్య అభిరుచి పెరుగుతుందని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చవ్వా వెంకటరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రం సమీపంలోని నది అగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్‌లో శుక్ర వారం ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు నా యుడి గారి జయన్న రచించిన దృక్కో ణం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమానికి ఆయనతో పాటు క వులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దృక్కోణం పుస్తకంలో నాటి ప్రాశ్యస్థాన్ని తెలుపుతూ సంస్థానాదీశుల పాలన, జాతర ప్రత్యేకత ను చాటుతూ కవి వర్ణించడం బాగుంద న్నారు. అలాగే ప్రముఖ కవుల రచనలను వ్యాసాల రూపంలో రూపొందించి నేటి తరానికి అందిచండం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో మహేందర్, అంబ టి భానుప్రకాశ్, అవనిశ్రీ, శ్రీనివాస్, నాగే శ్వరరావు, అధ్యాపకులు అరవింద్, మంగ ళగిరి శ్రీనివాసులు, గోపినాథ్‌రాథోడ్, హ రినాగభూషణం, శంకర్ పాల్గొన్నారు.

సెల్ ఫోన్లు అందజేత

గోపాల్‌పేట, డిసెంబర్ 20 : మండలం లోని చాకల్‌పల్లి గ్రామానికి చెందిన జైపా ల్‌రెడ్డి, సింగాయపల్లి గ్రామానికి చెందిన రాములు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకోవ డంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చే శారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీ ఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్లు గు ర్తించి, రికవరీ చేసిన సెల్‌ఫోన్లను శుక్రవా రం బాధితులకు అప్పగించినట్లు ఎస్సై నరే శ్ కుమార్ తెలిపారు. రెండు ఫోన్ల విలువ దాదాపుగా రూ.37వేలు ఉంటుందని ఆయన చెప్పారు.

రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 20 : రోడ్డుప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన ఎర్రవల్లి మండలం కోదం డాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం మేరకు కర్నూల్‌కు చెందిన జయకృష్ణ కర్నూల్ బ్యాం క్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. రెండు రోజుల కిందట జయ కృష్ణ బ్యాంక్‌లో పని నచ్చక ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ధర్మవరం స్టేజీ వద్ద జాతీయరహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న సమయం లో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఘటనాస్థలం లోనే మృతి చెందాడు. మృతుడి అక్క శ్రీవాణి ఫిర్యాదు మేర కు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముగ్గురికి గాయాలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 20 : అలంపూర్ చౌరస్తా సమీపంలో బైరాపురం గ్రామ శివా రులో రోడ్డు ప్రమాదం లో ముగ్గురికి గాయాలైన ఘటన చోటుచేసుకున్నది. ఏఎస్సై సుబ్బారెడ్డి కథనం ప్రకారం అలంపూర్‌కు చెందిన ప్రభాకర్, భార్య వాణి, కూతురు నిత్యప్రవచన ముగ్గురు బైక్‌పై అలం పూర్ చౌరస్తా నుంచి అలంపూర్‌కు వెళ్తుండగా బైరాపురం శివారులో వెనుకాల నుంచి వేరే బైక్ అతివేగంగా వచ్చి వీరి వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ముగ్గురికి గాయాలయ్యా యి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం అలంపూర్ దవాఖా నకు తరలించారు. ఢీకొట్టిన వ్యక్తి పరారయ్యాడని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 20 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ నుంచి అక్రమంగా ధాన్యం తరలిరాకుండా అధికా రులు సరిహద్దులో పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని ఏఈవో రాజేశ్ అన్నారు. శుక్రవారం వాహనాలను తనిఖీలు నిర్వహిం చారు. ఈ క్రమంలోనే కర్నూల్ నుంచి ధాన్యంతో లారీ రావ డంతో తనిఖీ నిర్వహించగా పన్ను, వే బిల్లులు సక్రమంగా లేకపోవడంతో వారితో పన్ను కట్టించుకున్నట్లు ఏఈవో తెలి పారు. అక్రమంగా సరిహద్దులు దాటి ధాన్యం రవాణ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలో కొత్తకోట విద్యార్థి ప్రతిభ

బాక్సింగ్ విభాగంలో వెండి పతకం గెలుచుకున్న విద్యార్థి ఎక్కె బాబా అజ్మీర్

కొత్తకోట, డిసెంబర్ 20 : ఈ నెల 19వ తేదీన పాల మూరు జిల్లాలో మినీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ బాక్సింగ్ ఈవెంట్‌లో అండర్-14, 48 కేజీల విభాగంలో కొత్తకోటకు చెందిన విద్యార్థి ఎక్కే బాబా అజ్మీర్ వెండి పతకం సాధించాడని మాస్టర్ అబ్దుల్ నబీ తెలిపారు. సీఎం కప్ ముగింపు వేడుకల్లో భాగంగా మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర, అదనపు కలెక్టర్ సురేంద్ర ప్రతాప్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ డిస్ట్రిక్ యూత్ స్కూల్స్ ఆఫీసర్ శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గెలుపొందిన విద్యార్థి కి డివైస్‌వో శ్రీనివాసులు, సెక్రటరీ శారదాబాయి, సీనియర్ కోచ్ నర్సింహులు, పలు వురు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చిన్నారి

చిన్నారి

వడ్డేపల్లి, డిసెంబర్ 20 : మండలంలోని తనగల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థిని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది. కిష్టాపురం గ్రామానికి చెందిన శేఖర్ గౌడ్ కుమార్తె చిన్నారి సీఎం కప్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

నిబంధనల ప్రకారమే ధాన్యం సేకరించాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

పెబ్బేరు, డిసెంబర్ 20 : ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ధాన్యం సేకరణ నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటే శ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన పెబ్బేరు, కంచిరావుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యంలో తేమ, తాలు, చెత్త లేకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని కేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించి, ఆన్ లైన్‌లో నమోదు చేయించాలన్నారు. అకాల వర్షాల నుంచి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచు

పెబ్బేరులో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

కోవాలని ఆయన సూచించారు.

మిల్లర్లకు ఇచ్చిన ధాన్యాన్ని సకాలంలో అందించాలి



మిల్లర్లతో సమీక్షలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

• అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల అర్బన్, డిసెంబర్ 20 : రైస్ మిల్లర్లకు ఇచ్చిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ 2022-23 సంబంధించి ధాన్యాన్ని వేలం దార్లకి అప్పగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఫిలిప్పైన్స్‌కు ఎగుమతి చేసే ధాన్యాన్ని వేలం వేసిన ధాన్యం నుంచి 5శాతం నూకతో బియ్యాన్ని సివిల్ సప్లై శాఖకు అందజేయాలన్నారు. 2024-25 వానకాలా నికి సంబంధించి సీఎంఆర్‌ను వెంటనే డెలివరీ చేయాలని సూచించారు. అలాగే బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వని మిల్లర్లు వాటిని త్వరగా అందజేయాలని సూచించారు. సమావే శంలో డీఎస్‌వో స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల, మిల్లర్లు తదితరులు ఉన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్

కొత్తకోట, డిసెంబర్ 20 : రాజ్యాంగం ద్వారా దేశ ప్రజ లకు ప్రాథమిక హక్కులను కల్పించిన డాక్టర్ బీ ఆర్ అంబే ద్కర్‌ను అనుచిత వ్యాఖ్యలతో అవమానించడం సరికాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని చౌరస్తాలో జరిగిన నిర సన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబే ద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇలాంటి కక్ష సాధింపు రాజకీ యాలను మానుకోవాలని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో బాలచందర్, శివ, శ్రీను, కురుమన్న, పెద్ద రాజు, మద్దిలేటి, నాని, కొండన్న, సుశీల, శిరీష, మన్నెమ్మ, సరళ, పద్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.

అమిత్‌షాను వెంటనే బర్త్‌రఫ్ చేయాలి

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 20 : సమానత్వానికి నిరా కరిస్తున్న అమిత్‌షాను వెంటనే బర్త్‌రఫ్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దిలేటి, సీఐటీయూ మండల కార్య దర్శి మాశపోగు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఉండ వెల్లి మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర సన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార మెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించి దేశ ప్రజల సమానత్వాన్ని నిరాకరించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్త్‌రఫ్ చేయాలన్నారు. అట్టడుగు జాతి ప్రజలకు వారి హక్కులను నిరాకరిస్తూ స్వేచ్ఛ, స్వాతం త్ర్యలపై ఉక్కు పాదాన్ని మోపుతున్న బీజేపీ నాయకులు, ప్రతి సందర్భంలో అంబేద్కర్‌పై విషం చిమ్ముతున్నార న్నారు. రాజ్యాంగం రచించిన మహనీయుడిని ఇలాంటి మాటలు అనడం సరికాదని ఇంటువంటి వ్యక్తులకు పార్ల

రాజోళిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

వనపర్తి జిల్లా కేంద్రంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

మెంట్ ఉండే అర్హత లేదని వెంటనే అమిత్ షాను బర్త్‌రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీను, అనంద్, శంకర్ గోవింద్, ఆచారి, దానియేలు, సుంకన్న, మధు, గొల్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

వనపర్తి టౌన్, డిసెంబర్ 20 : వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మ దహన కార్యక్రమాన్ని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డగిస్తూ పోలీసు లకు, సీపీఐ నేతలకు ఘర్షణ చోటుచేసుకున్నది. బడుగుల ఆశాజ్యోతి, దే